శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## పోలీసుల అదుపులో నిందితుడు

**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరులో ఓ గిరిజన చిన్నారిపై అత్యాచారయత్నానికి పాల్పడిన పటాన్ మీరా మొహిద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గురువారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆ గిరిజన చిన్నారిపై ఈ 60 ఏళ్ల వృద్ధుడు అత్యాచారయత్నానికి పాల్పడడం ఆ ప్రాంతంలో సంచలనం కలిగించింది. విషయం తెలుసుకున్న ఆ బాలిక బంధువులు, చుట్టుపక్కల వారు మీరా మొహిద్దీన్ ఇంటిని ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు చేపట్టారు. ఈ మేరకు మీరామొహిద్దీన్‌పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందని కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు తెలిపారు.

## పోలీస్‌స్టేషన్‌ను తనిఖీచేసిన ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి

**సైదాపురం జులై 7 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్‌పి తిరుమలేశ్వర్‌రెడ్డి శుక్రవారం ఆకస్మికంగా తనీకి చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పలు విషయాలపై రాపూరు సిఐ కోటేశ్వరరావును, ఎస్ఐ చల్లావాసును అడిగి తెలుసుకున్నారు.

## ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలి

**కావలి, జులై 7 ప్రభాతవార్త** ద్విచక్రవాహనదారులందరూ విధిగా హెల్మెట్‌ను ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి రోడ్ ట్రాన్స్‌పోర్టు అధికారి(ఆర్టీవో) వై.సుధాకర్‌రెడ్డిలు తెలిపారు. కావలి పట్టణ జాతీయ రహదారిపై ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో శుక్రవారం సాయంత్రం రహదారి భద్రత, హెల్మెట్ వాడకంపై రవాణా శాఖ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ అధికారులు మాట్లాడారు. హెల్మెట్ ధరించి ప్రాణరక్షణ పొందాలన్నారు. రహదారి భద్రత సూచనలను పాటిస్తూ ప్రమాదాల్ని నివారించాలన్నారు. ద్విచక్రవాహనం కొనుగోలు చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఇస్తున్నా వాడటం లేదన్నారు. హెల్మెట్ ధరించకపోతే కేసు రాసినట్లయితే డ్రైవింగ్ లైసెన్సు, తదితర లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా పది వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదంలో చిక్కుకొని ప్రాణాలు పోగొట్టుకోవడం, అంగవైకల్యం కలగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి వన్‌టౌన్ సిఐ శ్రీనివాసరావు, టు టౌన్ సిఐ సుధాకర్‌రావు, బ్రేక్ఇన్స్‌పెక్టర్ల సుందరరావు, కరుణాకర్, రాంబాబు, పట్టణంలోని ఎస్ఐలు, ఎఎస్ఐలు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సెల్ పేలి స్కూటరిస్ట్‌కు తీవ్ర గాయాలు



**కావలి, జులై 7 ప్రభాతవార్త** సెల్ పేలి స్కూటరిస్టుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనలో కాలు, చేయి విరిగిపోయి వైద్యశాలలో సాయిప్రదీప్ చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటన శుక్రవారం కావలి సమీపంలోని కొత్తపల్లి వద్ద జరిగింది. వివరాలు ఇలావున్నాయి. లింగసముద్రం మండలం చిన్నపవని గ్రామానికి చెందిన సాయిప్రదీప్ కావలి విట్స్ కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. సప్లమెంటరీ పరీక్షలు రాసేందుకు స్కూటర్‌పై సాయిప్రదీప్ కావలికి వస్తుండగా కొత్తపల్లి వద్ద ఆయన ప్యాంట్ జేబులో వున్న సెల్ ఒక్కసారిగా పేలిపేయి మంటలు రావడంతో భయపడి స్కూటర్‌పై నుంచి కిందపడ్డాడు. 108 వాహనంలో కావలి వైద్యశాలకు తరలించారు. కాలు, చేయి ఫ్యాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు. సెల్ పేలి యువకుడు గాయాలపాలయ్యాడన్న వార్త దావాలనంలా వ్యాపించడంతో ప్రజలు భయపడుతున్నారు.

## జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులను స్వయంగా పరిశీలించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై7, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని జగనన్నకు చెబుదాం, స్పందన ఫిర్యాదులను కమిషనర్ వికాస్‌మర్మత్ వివిధ విభాగాల అధికారులతో కలిసి స్వయంగా శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్థానిక వెంగళరావు నగర్ నందు వచ్చిన స్పందన ఫిర్యాదును పరిశీలించి, సమస్య పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. స్థానిక 30వ డివిజన్ హెచ్.కె.బాబునగర్ లో వచ్చిన స్పందన ఫిర్యాదును పరిశీలించి, సమస్య పరిష్కారం కొరకు తగిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు చెప్పారు. అనంతరం జేమ్స్ గార్డెన్ ప్రాంతంలో జగనన్నకు చెబుదాంలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, సమస్యల పరిష్కారం కోసం తగినచర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సచివాలయాల అమెనిటీస్, ప్లానింగ్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విశేష ప్రజాదరణ



**కొడవలూరు జూలై 7 ప్రభాతవార్త:** నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర కొడవలూరు మండలంలో గురువారం రాత్రి యల్లాయపాలెంగ్రామం నుంచి నార్త్‌రాజుపాలెం వరకు శుక్రవారం సాయంత్రం నార్త్‌రాజుపాలెంగ్రామంలోని పిఎస్ఆర్ కళ్యాణ మండపం నుండి తలమంచి పైడేరు వరకు విశేష ప్రజాదరణతో, గజమాలలతో, కర్పూర హారతులతో ద్విగ్విజయంగా ప్రజలు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతనంలో కొడవలూరు మండల టీడీపి నాయుకులు కార్యకర్తలు పాల్గోని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, చెముకుల శృష్ణచైతన్య, మిక్కిలింపేట సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్క మధన్‌మోహన్, కోడూరు సుధాకర్‌రెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## తోటపల్లి గూడూరు మండల పరిషత్ సమావేశాన్ని బహిష్కరించిన టీడీపీ ఎంపీటీసీలు, పంచాయతీ సర్పంచ్‌లు



**తోటపల్లి గూడూరు, జూలై 7, ప్రభాతవార్త** తోటపల్లి గూడూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రభుత్వ విధానాలకు నిరసనగా శుక్రవారం టీడీపీకి చెందిన ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సమావేశాన్ని బహి ష్కరించి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పం చ్‌ల ప్రాథమిక హక్కులను కాలరాసి 14, 15వ ఆర్థిక సంఘం నిధులు దారి మళ్లించి అభివృద్ధి పనులను అడ్డుకుంటుందని తెలిపారు.

ప్రొటోకాల్ ప్రకారం టీడీపీ సర్పంచ్‌లకు, ఎంపీటీసీలకు ప్రభుత్వ కార్యక్రమాల్లో అవకాశం లేకుండా చేస్తున్నారని, కనీస సమాచారం కూడా చెప్పడం లేదని అన్నారు. నరకూరు ఎంపీటీసీ కొనతం రఘుబాబు మాట్లాడుతూ ప్రభుత్వంలో సర్పంచ్‌లకు విలువ లేకుండా పోయిందని ఆరోపించారు. తోటపల్లి గూడూరు మండలంలో గృహ నిర్మాణాలు వెనుకబడి ఉన్నాయని గుర్తు చేశారు. మండలంలోని విలుకానిపల్లిలో లబ్దిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేసినప్పటికి అతీగతి లేదన్నారు. వాస్తవ లబ్ది దారులకు అవకాశం లేకుండా ఉన్న వాళ్లకే ఇంటి పట్టాలు కేటాయించినట్లు స్తానిక సర్పంచ్ పావని ఆరో పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లకు ప్రాధాన్యత కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఇసుకపాలెం సర్పంచ్ ఇంగిరాల చైతన్య మాట్లాడుతూ మండల అధికారులకు కనీసం సర్పంచ్ పేరు కూడా గుర్తుపెట్టుకోలేని స్థితిలో ఉన్నారని ఎద్దేవ చేశారు. తమతమ గ్రామంలో కూడా సర్పంచ్‌కు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని, మంగలదొరువు సర్పంచ్ చిట్టేటి కవిత, చిన్న చెరుకూరు సర్పంచ్ ఉయ్యాల భ్రూస్కర్ వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సర్పంచ్‌లకు దక్కాల్సిన నిధులు కేటాయించి గ్రామాభివృద్దిని కాపాడాలని కోరారు.

# టిడిపికి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు



**నెల్లూరు సిటీ, జూన్7, ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో టిడిపికి ఒక సీటు కూడా వచ్చే పరిస్థితి లేదని నెల్లూరు రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మినీ బైపాస్‌రోడ్డులోని ఆదాల కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో ఆరోసారి ఓడిపోతే జాతీయస్థాయిలో రికార్డుగా సాధిస్తారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే జిల్లాలో ఐదుసార్లు ఓడిపోయి రికార్డు సాధించారని గుర్తుచేశారు. టిడిపి అంతర్గత సమావేశంలో తనపై అసత్య ప్రచారాలు చేయడం దారుణమన్నారు. ఎవరో ఒకరిపై బురద చల్లడం అలవాటన్నారు. టిడిపిని సర్వనాశనం చేసింది సోమిరెడ్డి అని ఆరోపించారు. సోమిరెడ్డి మైండ్ గేమ్ కారణంగానే వైసీపీకి పదికి పది సీట్లు వచ్చాయన్నారు. ప్రస్తుతం టిడిపికి అభ్యర్థులు కూడా లేరన్నారు. వైసీపీలో తిరస్కరించిన వారిని తీసుకోవాల్సి న పరిస్థితి కూడా లేదన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నెల్లూరుజిల్లాలో పాదయాత్ర సందర్భంగా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని ఎంపీ ఆదాల తెలిపారు. తొమ్మిదేళ్లుగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఏం చేశారో చెప్పాలని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని ప్రశ్నించారు. అధికారంలో ఉండి కూడా ఏమి చేయలేక ఇప్పుడు ఏదో పోరాటం చేస్తే పనులు జరుగుతున్నాయని ప్రచారం చేయడం హాస్యాస్పందంగా ఉందని పేర్కొన్నారు. తాను సీఎం జగన్మోహన్‌రెడ్డికి విజ్ఞప్తి చేసి నిధులు తెచ్చుకున్నామన్నారు. నేషనల్ హైవే పైన టోల్ గేటుకు ఉద్యమం చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తాము దాన్ని ఎప్పుడో ఆపించామని, దానికి సంబంధించిన లేఖను విలేకర్లకు చూపించారు. ఇప్పటివరకు దాదాపు 70కోట్ల రూపాయల నిధులు రూరల్ నియోజకవర్గానికి మంజూరు చేయించామని, ఇంకా తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు గౌరి, మోబినా, ఫామిద, వాసంతి, విజయలక్ష్మీ, ఒరిస్సా శ్రీనివాసరెడ్డి, అవినాష్, మూలే విజయభాస్కర్‌రెడ్డి, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, మొయిళ్ల సురేష్‌రెడ్డి, అబుబకర్, పాలకీర్తి రవి, మేఘనాథ్ సింగ్, రియాజ్, జీవనప్రసాద్ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి బాడ్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ముక్కాల



**నెల్లూరు, జులై7 ప్రభాతవార్త-విద్య** శుక్రవారం నగరంలోని స్థానిక ఇస్కాన్ సిటీలో గత ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి మోగా బాట్మింటన్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాద్ పాల్గొని లాంచనంగా టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదన్నారు. బిఏఐ అనుమతి కలిగిన టోర్నమెంట్స్ లోనే క్రీడాకారులు పాల్గొనాలని సూచించారు. అలాగే టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వచ్చిన జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాడ్మింటన్ అధ్యక్షులు దూడల సుధాకర్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మద్దిపాటి ప్రసాద్‌రావు, తాళ్లపాక వరప్రసాద్, పెంచల్ బాస్కర్, రఘు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో గృహాల పంపిణీపై సమీక్షించిన కమిషనర్ వికాస్ మర్మత్



**నెల్లూరు కార్పొరేషన్, జూలై7, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని లేఅవుట్లలో టిడ్కో ఇళ్ల స్థలాల మీద సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని ఎ.పి.జె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న కమిషనర్ వికాస్‌మర్మత్ మాట్లాడుతూ 365.430 అడుగుల ఇళ్లప్లాట్లలో మంజూరైన మెప్మా విభాగానికి పలు సూచనలు, సలహాలు జారీ చేశారు. బ్యాంక్‌లోన్‌కు అర్హులైన లబ్ధిదారులకు రుణాలు మంజూరు సులభతరం చేయాలని సూచించారు. రుణాల మంజూరులో తలెత్తే వివిధ సందేహాలను నివృత్తి చేసి లోన్ అందేందుకు మెప్మా విభాగం పూర్తిగా సహకరించాలని సూచించారు. లోన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు లబ్ధిదారులను, బ్యాంకర్లతో అనుసంధానించి రుణాలు మంజూరు అయ్యేలా పర్యవేక్షించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ టి.పి.ఆర్.ఓ సూపరింటెండెంట్, మెప్మా విభాగం డి.సి.ఓ,సి.ఎమ్.ఎమ్,సి,ఓ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డిఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ చందన



**నెల్లూరు కార్పొరేషన్, జూలై7, ప్రభాతవార్త** జిల్లాకు సంబంధించి గత సంవత్సరం సెప్టెంబర్ 23వ తేదీన ప్రాంతీయ రవాణాశాఖ అధికారిగా శ్రీ చందనను నియమించారు.

అప్పటి నుండి డిపార్ట్మెంట్ ట్రైనింగ్ వెళ్లారు. శిక్షణ పూర్తిచేసుకుని నెల్లూరు ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో పూర్తిస్థాయి పదవీ బాధ్యతలు శుక్రవారం చేపట్టారు. అనంతరం ఉపరవాణా కమిషనర్ శ్రీచందర్‌కి జాయినింగ్ రిపోర్టు ఇచ్చారు. విజయవాడ, ఇతర ఉపరవాణా కమిషనర్ వారి కార్యాలయాలు, గుంటూరు విశాఖపట్నం కర్నూలు, కడపలో ట్రైనింగ్‌ను పూర్తి చేసుకున్నారు. అలీఆగు (సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రోడ్ ట్రాన్స్ పోర్ట్) పూణే, మహారాష్ట్రలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఇంతకాలం ఇంచార్జ్ ప్రాంతీయ రవాణా శాఖ అధికారిగా పనిచేసిన స్థానిక రవాణాశాఖ మోటార్ వాహనాల తనిఖీ అధికారి కొర్రపాటి మురళీమోహన్ శ్రీచందనకు బాధ్యతలు అప్పచెప్పారు.

## ఫ్లెక్సీల ఏర్పాటులో వివాదం



**కొండాపురం, జులై 7 ప్రభాతవార్త** కొండాపురం తెలుగుదేశం పార్టీలో నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ఆ విభేదాలు మరోసారి భగ్గుమని తెలుగు తమ్ముళ్లు వీధికెక్కారు. ఈ నెల 11,12 తేదిలలో కొండాపురం మండలంలో లోకేష్ పాదయాత్ర జరుగనుంది. 11వ తేది రామానుజపురం వద్ద లోకేష్ పాదయాత్ర మండలంలోకి ప్రవేశించనుంది.

దీంతో టిడిపి నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా కాకర్ల సురేష్ లోకేష్‌కు స్వాగత ఫ్లెక్సీలను లారీలో పంపి లోకేష్ ప్రవేశించే దగ్గర నుండి వేల సంఖ్యలో ఫ్లెక్సీలు కట్టేందుకు సిద్ధమయ్యారు. ఆ ఫ్లెక్సీలలో ఉదయగిరి టిడిపి ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఫోటో లేకపోవడంతో ఆయన వర్గానికి చెందిన నాయకులు ఫ్లెక్సీల ఏర్పాటును వ్యతిరేకించారు. బొల్లినేని ఫోటో లేకుండా ఫ్లెక్సీలను కట్టనిచ్చే సమస్యే లేదని బొల్లినేని వర్గం, ఏమైనా కట్టి తీరాల్సిందేనని కాకర్ల వర్గం పట్టుబట్టాయి. ఇరువర్గాల మధ్య వాదోపవాదాలు జరిగి ఘర్షణ స్థాయికి వెళ్లాయి. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసులు కూడా పెట్టుకున్నారు. మండలంలో శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే సహించేది లేదని ఎస్ఐ ఖాజావలి ఆ వర్గాలకు హెచ్చరించారు. లోకేష్ పాదయాత్ర సమయంలో టిడిపి వర్గాల్లో విభేదాలు రచ్చ ఎక్కడంతో మండలంలో టిడిపి కార్యకర్తలు నిరాశ నిస్పృహల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

## మార్కెట్‌లోకి కియా నూతన సెల్టోస్

**నెల్లూరు, జులై7 ప్రభాతవార్త-విద్య** భారతీయ వాహన మారె ్కట్‌లో ప్రారంభించిన నాటినుండి స్థిరమైన మార్కెట్‌ను సంపాధించుకున్న తమ సంస్థ వినియోగ దారులకు మరింత చేరువయ్యేందుకు నూతన మెడళ్లను ప్రవేశపెట్టినుందని కియా ఇండియా ఎంపీ సిఈఓ తైజిన్ పార ్క వెల్లడించారు. శుక్రవారం నగరంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దేశంలో ఎక్కువగా ఆరణ పొందిన సెల్టోస్‌ను ఆదునీకరించి మార్కెట్‌లోకి విడుదల చేయనున్నామని తెలిపారు. ఈనెల 14నుండి ఆయా నూతన వాహనం బుకింగ్స్, 25నుండి విక్రయాలు సాగించనునా ్నమన్నారు. ఈ వాహనంలో ఇంటీరియర్స్ నూతనంగా ఉండటంతోపాటూ అడ్వాన్స్ అసిస్టెన్స్ సిస్టమ్, వంటి భద్రతా ఫీచర్స్ పొందుపరచామన్నారు. 1.5లీటర్ పెట్రోల్, డీజిల్ పవర్ ట్రెయిన్లతో మాన్యువల్, ఆటోమేకిట్ ట్రాన్స్‌మిషన్లలో అందుబాటులో ఉందన్నారు. 2025 నాటికి తమ సంస్థనుండి మరో 3 నూతన మెడల్లు తీసుకువచ్చేందుకు సన్నాహకాలు చేస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ నూతన వాహనల్లో రెండు విద్యుత్ వాహనాలుకావటం విశేషమన్నారు. వినియోదారులకు మెరుగైన సేవలు అందించేందుకు విక్రయ కేంద్రాలు పేంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం



**కావలి, జులై 7 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర జనప్రభంజనం మధ్య విజయవంతంగా సాగుతోందని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నారా లోకేష్ పాదయాత్ర ఎలా సాగుతుందో, అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తామన్న మంత్రులు, ఎమ్మెల్యేలకు ఈ పాదయాత్ర చెంపపెట్టు అన్నారు. ఈ రాష్ట్రానికి దిశనిర్దేశాన్ని చూపించే రాజకీయ నాయకుడుగా నారా లోకేష్ యువగళం పాదయాత్రలో అన్ని వర్గాలతో ఇష్టాగోష్టి జరిపి రాజకీయ స్టార్ హీరోగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఈ పాదయాత్రలో పేదల కష్టాలు తెలుసుకుంటూ వారికి రానున్న టిడిపి ప్రభుత్వంలో అండగా వుంటానని ఇస్తున్న హామీలు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయన్నారు. అతి తక్కువ సమయంలో 2 వేల కిలోమీటర్లు నడవడం కావలి నియోజకవర్గంలో ఫైలాన్ ఏర్పాటు చేయడం అందరికి ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ నియోజకవర్గంలో కూడా లోకేష్‌బాబు పాదయాత్ర అత్యంత విజయవంతమవుతుందన్నారు.

**నెల్లూరు జిల్లాలో ఎమ్మెల్యేలు బరితెగించి దోపిడీ చేస్తున్నారు:**

జిల్లాలో ఎమ్మెల్యేలు, మంత్రులు బరితెగించి దోపిడీ చేస్తున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. అవినీతి దురాగతాలకు పాల్పడుతున్న పాలకులను, అధికారులను వదిలిపెట్టేది లేదన్నారు. కావలికి వస్తుంటే రోడ్డు మీద గ్రావెల్ అక్రమంగా తరలిపోతుందన్నారు. ఈ నాయకులకు సిగ్గులేదా అని ప్రశ్నించారు. జిల్లాలోని ఎమ్మెల్యేలలో కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కుటుంబ సభ్యుల దోపిడీ 1 నుంచి 4వ స్థానంలో వుంటుందని ఆయన దుయ్యబట్టారు. కావలి ఎమ్మెల్యే అక్రమ, అరాచకాల దోపిడీలతో ఎన్ని కోట్లు సంపాదించాడో మన్నెమాల సుకుమార్‌రెడ్డిని అడిగితే చిట్టా బయటపెడతాడని ఆయన తెలిపారు. ఈ ధన దాహానికి అంతం లేదా అని ఆయన ప్రశ్నించారు. ముసునూరులో దుగ్గిరాల కరుణాకర్ ఈ అధికార పార్టీ నేతల వల్ల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడిందన్నారు. స్పందించిన తాము తొమ్మిదిన్నర లక్ష డబ్బులు ఇచ్చి తాకట్టులో వున్న ఇంటి పత్రాలను లోకేష్‌బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేసి ఆదుకున్నామన్నారు. జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ ద్వారా వారికి రావాల్సి న అన్ని కల్పించామన్నారు. వారిని ఆదుకున్నందుకు తనపైన, రవిచంద్ర, మాలేపాటిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారన్నారు. ఈ సంఘటనలో కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, తదితరులను అరెస్ట్ చేసినందుకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ని బదిలీ చేశారన్నారు. ఉదయగిరి నారాయణ మృతిలో హంతకుల్ని కఠినంగా శిక్షించలేదన్నారు. శిక్షించని పోలీసులకు మాత్రం బదిలీలు లేవన్నారు. ఈ అరాచకాలకు చరమగీతం పాడే రోజులు వస్తున్నాయన్నారు. పాత నెల్లూరు జిల్లాలో పది స్థానాలు టిడిపి కైవసం చేసుకోవడం ఖాయమన్నారు. మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎజిపి పోట్లూరు శ్రీనివాసులు, లీగల్ సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వింజమూరులో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



**వింజమూరు, జులై7(ప్రభాతవార్త):** వింజమూరులోని బంగ్లాసెంటర్‌లో ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ముందుగా ఎమ్మార్పీఎస్‌జెండా దిమ్మె వద్ద మాదిగల ఆత్మగౌరవ పతాకాన్ని ఎగురవేశారు. ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ మల్లెల తిరుమలేశ్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాజన సోషలిస్ట్ పార్టీ నెల్లూరుజిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బంగ్లాసెంటర్, అశోక్‌నగర్, అరుందతీయవాడ లో మాదిగల ఆత్మగౌరవ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా పందిటి అంబేద్కర్ మాదిగ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ జన్మదినోత్సవం, ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించామన్నారు .దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అవుతున్నా ఒక్క మాదిగ జాతికి మాత్రం 1994జులై7న స్వతంత్రం వచ్చిందని అందుకు మహాజన నేత మంద కృష్ణ మాదిగ పోరాటంతో మాదిగలకు నేడు ఆత్మగౌరవం వచ్చిందన్నారు. మాదిగ, మాదిగ ఉపకులాలకు , ఆత్మగౌరవం, చైతన్యం సాధించి సమాజంలోని నిరాదరణకు గురవుతున్న బడుగుబలహీన వర్గాలకోసం , అగ్రవర్ణాల్లోని పేదల కోసం పోరాటం చేసి సంక్షేమపతకాలు సాధించిన ఘనత మందకృష్ణ మాదిగకే దక్కుతుందన్నారు. మాదిగల చిరకాల వాంఛ అయిన ఎస్సీ వర్గీకరణ ప్రస్తుతం జరిగే పార్లమెంట్ సమావేశాల్లో చట్టబద్ధత కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఎంఎస్ జిల్లా కోకన్వీనర్ సుజాత, ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ గోచిపాతల ఆనంద్‌మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నేతలు పల్లెబోయిన మాల్యాద్రి , ఎమ్మార్పీఎస్ కలిగిరిమండల ఇన్‌చార్జ్ నందిపోగు వెంగళరావ్, ఎమ్మార్పీఎస్ నాయకులు బక్కా కృష్ణమూర్తి, పందిటి రాజేంద్ర, గోచిపాత సాంబశివరావ్, గంగపట్ల నాగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి విజయానికి నిరంతరం కృషి చేస్తా



**వింజమూరు, జులై7(ప్రభాతవార్త):** ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపికి వెన్నుదన్నుగా ఉంటూ వైసిపి విజయానికి నిరంతరం కృషి చేస్తానని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరుకు వచ్చిన సందర్భంగా వింజమూరు వైసిపి నేతలు రాజగోపాల్‌రెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ జగనన్న ఆశయసాధనకు కృషి చేస్తానన్నారు. ఒక క్రమశిక్షణకు మారుపేరుగా, నమ్మకానికి పెట్టింది పేరుగా మేకపాటి కుటుంబం జగనన్న మనసులో ముద్ర వేసుకుందన్నారు. ఏమాత్రం జగనన్న నమ్మకాన్ని నిలబెడుతూ నియోజకవర్గంలో 2024ఎన్నికల్లో వైసిపి విజయఢంకా మ్రోగిస్తానన్నారు. నియోజకవర్గంలోని నేతలందరిని కలుపుకుపోతానన్నారు. పార్టీలో చిన్న చిన్నలోపాలుంటే సర్దుకుంటామని , ఒకే కుటుంబంగా ఉంటామన్నారు .ఈకార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, మండల మాజీ వైసిపి కన్వీనర్లు గువ్వల కృష్ణారెడ్డి మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి ,నీలం సంజీవరెడ్డి, కొండపల్లి రమేష్, భోజనపు గోపి, ఎల్.సుధాకర్‌రెడ్డి, యత్తపు శ్రీనివాసులురెడ్డి, సుబ్బరాయుడు, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి , సోషల్‌మీడియా ప్రతినిధి జిలానీ , చీమల హజరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్‌సిసి ఎ సర్టిఫికేట్లు పంపిణీ




**కావలి రూరల్, జులై 7 (ప్రభాతవార్త):** కావలి పట్టణంలోని వెంగళరావునగర్ శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో ఎన్‌సిపి ఎ సర్టిఫికేట్లను శుక్రవారం పంపిణీ చేశారు. పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయిని బత్తల శార్వాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎన్‌సిసి మన పాఠశాలలో వుండడం మన అదృష్టమన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్‌సిసి కేర్‌టేకర్ తిప్పారెడ్డి కొండారెడ్డి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2021-23 సంవత్సరానికి 39 క్యాడెట్స్ ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. వీరందరికి 10 ఆంధ్రా నావల్ యూనిట్ నెల్లూరు కమాండింగ్ అధికారి ఎల్.టి.సిడిఆర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు సర్టిఫికేట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. క్యాడెట్స్ జీవితంలో క్రమశిక్షణతో మెలిగి మంచి స్థాయికి వచ్చి దేశ సేవ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజాద్ అలి, శ్రీనివాసులు, సాబీర, శ్రీలక్ష్మి, రజిని, విజయలక్ష్మి, సుమన, సుబ్బయ్య, ఏసురత్నం, అభిషేక్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బ్రాంచ్‌లో ఆజాదీకా అమృత్ మహోత్సవం



**కందుకూరు, జులై7, (ప్రభాతవార్త):** ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా భారతీయ స్టేట్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయంలో ఖాతాదారులు, పట్టణ ప్రముఖులతో టౌన్ హాల్ సమావేశం నిన్న రాత్రి7గంటలకు జరిగింది. ఈ కార్యక్రమాన్ని రీజనల్ మేనేజర్ కె.సూర్యప్రకాష్ ప్రారంభించి ఖాతాదారుల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. వారి నుండి సూచనలు, బ్రాంచీలలోఎదుర్కొంటున్న ఇబ్బందులు అడిగి తెలుసుకుని తక్షణ పరిష్కారాలు తెలిపారు. బ్యాంకులో వస్తున్న సాంకేతిక సదుపాయాలపై సుహాసిని, డిప్యూటీ మేనేజర్ అవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ఖాతాదారులు, డ్వాక్రా గ్రూపుల ఆర్పీలు, మెంబర్లు, వెలుగు అధికారులు పాల్గొన్నారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.వెంకటేష్, బ్రాంచీల భవన యజమానులను సత్కరించారు. ఈ కార్యక్రమ నిర్వహణ, వందన సమర్పణ శ్రీ యస్.సుబ్బారావు, డిప్యూటి మేనేజర్ ఆధ్వర్యంలో జరిగింది.

## ఈనెల 9న యువగళం సమావేశం

**ఉదయగిరి జులై 7 (ప్రభాతవార్త):** ఉదయగిరి మండలంలోని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చింతనబోయిన బయ్యన్న యాదవ్ మాట్లాడుతు జులై నెల 9 వ తేది ఆదివారం ఉదయగిరిలోని చెంచల బాబుయాదవ్ అతిధి గృహంలో యువగళం పాదయాత్రపై సమీక్షా సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ చెంచల్‌బాబుయాదవ్ హాజరౌతారని తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చేజర్ల, జులై7(ప్రభాతవార్త):** చేజర్ల మండలం ఆదూరుపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6.30వరకు విద్యుత్‌సరఫరా ఆపివేయనున్నట్లు ఎఇ శ్రీకాంత్ పేర్కొన్నారు. సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ కారణంగా విద్యుత్ సరఫరాను ఆపివేయనున్నా మన్నారు. ఈప్రాంత వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు



**ఉదయగిరి జులై 7 (ప్రభాతవార్త)** ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ 58 వ పుట్టినరోజును పురస్కరించుకొని ఎంఆర్‌పిఎస్ దండోర 29 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంఆర్‌పిఎస్ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్‌మాదిగ ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నేడు రాష్ట్రంలో వృద్దులకు వితంతువులకు పెన్షన్ పథకం కాని 108 అంబులెన్స్ ఆయన ఉద్యమ ఆలోచన నుండి వచ్చినవే అని తెలిపారు. అణగారిని జాతులలో ఆత్మస్థైర్యాన్ని నింపి వారికి నేనున్నాంటు తోడుగా నడిచిన వ్యక్తి పుట్టినరోజు కార్యక్రమం జరుపుకోవడం హర్షదాయకం అని అన్నారు. నేటి యువకులకు నవయుగ అంబేద్కర్‌గా ఆయన ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తు ప్రజలలో చిరస్థాయిగా ఉన్నాడని తెలిపారు. ఈకార్యక్రమంలో బకీర్‌జాష్వా, బెజవాడ గురవయ్య, లక్కినేని అశోక్, రమణయ్య, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసామాగ్రి పంపిణీ

**చేజర్ల, జులై7(ప్రభాతవార్త):** చేజర్ల మండలం నెర్నూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దాత వెన్నపూస పెంచలరెడ్డి సహకారంతో విద్యార్థులకు అవసరమైన విద్యాసామాగ్రిని అందజేశారు. మొదటి నుంచి పాఠశాల అభివృద్ధికోసం తన వంతు సహాయ సహకారాలను పెంచలరెడ్డి అందజేస్తున్నారని , పేద పిల్లల విద్యపట్ల పెంచలరెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరచడం హర్షించదగిన విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తాళ్ళ శ్రీనివాసులు పేర్కొన్నారు. గత ఏడాది ఇదే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో ఒక విద్యా వాలంటీర్‌ను ఏర్పాటు చేసి వారికి నెల నెల ఇచ్చే పారితోషికంలో ఉపాధ్యాయుడు పెంచలరెడ్డి కలిపి చెల్లించేవాడన్నారు. విద్యార్థులకు అవసరమైన పెన్ను, నోట్‌పుస్తకాలు, పలకలు, బలపాలు తదితర సామాగ్రిని ప్రతి ఏటా విద్యార్థులకు అందించడం హర్షించదగిన విషయమన్నారు. తమ గ్రామంలోని పిల్లలు మంచి చదువులు చదువుకుంటే వారు వృద్ధిచెంది గ్రామాభివృద్ధికి సహకరిస్తారన్న ఆలోచనతో పెంచలరెడ్డి ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. ఈ ఏడాది కూడా పాఠశాలలో విద్యావాలంటీర్ ఏర్పాటుకు అవసరమైన నగదును కొంతమేర పెంచలరెడ్డి విరాళంగా అందించేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఆ సచివాలయ పంచాయతీ కార్యదర్శి కరియావుల వెంకటేష్ కూడా వాలంటీర్‌కు అయ్యే ఖర్చులో నెల నెలా 1500రూపాయలు ఇచ్చేందుకు ముందుకు రావడం పేద విద్యార్థుల పట్ల, చదువుపట్ల ఆయనకున్న అంకితభావం అర్థమవుతుందన్నారు. తాను కూడా తనవంతుగా కొంత మొత్తాన్ని ఇచ్చి వాలంటీర్‌ను ఏర్పాటు చేసుకునేందుకు విద్యాకమిటీ తీర్మానించిందన్నారు. ఈసందర్భంగా పెంచలరెడ్డిని ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎలిబోయిన రమేష్‌కుమార్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలు తనీకి చేసిన పోలీసులు



**ఉదయగిరి జులై 7 (ప్రభాతవార్త):** ఉదయగిరి మండలం గండిపాళెం రోడ్డులో ఉదయగిరి ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి వాహనాల తనీఖీ చేపట్టారు. ఈకార్యక్రమంలో పలువాహనాలు తనీఖీ చేసిన ఆయన వాహన దారులకు హెల్మెట్ తప్పనిసరిగి ధరించాలని మద్యం త్రాగి వాహనాలు నడపకూడదని సూచించారు. తగిని పత్రాలు లేకుండా వాహనాలు నడుపుతున్న వారిమీద కేసులు నమోదుచేసి చలానాలు విధించారు.

## ఉద్యోగుల తీరుపై విచారణ

వరికుంటపాడు, జులై7, (ప్రభాతవార్త):మండలంలోని పెద్దిరెడ్డిపల్లి పంచాయతి పరిదిలో బ్రాహ్మణపల్లి కేంద్రానికి



ప్రభుత్వం సరఫరాచేసిన విలువైన పోలిక్ సిరప్‌లను వృదాగా బయటపడేసిన వైనంపై శుక్రవారం ప్రభాతవార్త దినపత్రికలో చెత్తలో ప్రభుత్వం అందించిన సిరప్‌లు అనే కదనానికి స్పందించిన జిల్లా అదికారుల ఆదేశాల మేరకు సి.హెచ్.ఒ రాజశేఖరరాజు, ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ కళావతిలు హుటాహుటిన అంగన్‌వాడి కేంద్రానికి చేరుకొని అంగన్‌వాడి కార్యకర్త, ఆయా, ఎ.వి.ఎంలను సమగ్రంగ విచారించారు. మందులు సరఫరా అయిన తీరును అడిగితెలుసుకున్నారు. అంగన్‌వాడి కార్యకర్త ఆయాలకు మెమో అందజేసి 24 గంటల్లో వివరణ ఇవ్వాలని సూసించారు.

## ఎంజిఆర్ బస్టాండ్‌కు ఆర్టీసి బస్సుల రాకపోకలు నేటి నుండి



**ఆత్మకూరు, జులై7(ప్రభాతవార్త):** ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన ఎంజిఆర్ బస్టాండ్‌లోకి ఆర్టీసి బస్సులను రేపటి నుండి రాకపోకలు కొనసాగించేందుకు అధికారులు శుక్రవారం ఏర్పాట్లు సిద్ధం చేశారు. శనివారం ఆర్టీసి బస్సులు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. బస్సుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బస్టాండ్ ప్రాంతంలో ఉన్న తోపుడు బండ్లు ఆటోలను నిర్దిష్ట స్థలాల్లో ఏర్పాటు చేయాలని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ నాగేశ్వరరావ్, ఆత్మకూరు ఎస్ఐ ముత్యాలరావులు తెలిపారు. ఈకార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు నాగయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ , వైసిపి నేత ఇందూరు వెంకటరమణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ , పొదుపు సమైక్య సభ్యులు, తోపుడు బళ్ళు, ఆటోల నిర్వాహకులు పాల్గొన్నారు.

## కుట్టుశిక్షణ సర్టిఫికేట్లు పంపిణి




**బిట్రగుంట, జులై7, (ప్రభాతవార్త):** బోగోలు మండలం విశ్వనాదరావుపేటలో అవార్డు స్వచ్ఛందసేవాసంస్త ఆద్వర్యంలో ఉచితంగ కుట్టుశిక్షణ పొందిన మహిళలకు సర్టిఫి కేట్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. అవార్డు స్వచ్ఛందసంస్త ఆద్వర్యంలో శుక్రవారం కాంద్ర యువనేస్తం సహకారంతో వీటిని మండల విద్యాశాఖాదికారిణిఎం జయమ్మ పంపిణిచేశారు. ఈసందర్భంగ మాట్లాడుతు మహిళలు తమకాళ్ళపై తాము నిలబడి ఆర్దికంగ బలోపేతమయ్యేందుకు స్వచ్ఛంద సంస్తలు వారికి ఇటువంటి శిక్షణలు ఏర్పాటుచేయడం ఎంతైనా అభినందనీయమన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ గందూరి మంజులు స్వచ్ఛందసేవాసంస్త వ్యవస్తాపకురాలు బాలశైలజ, గిరిజన జాగృతివేదిక రాష్ట్ర ప్రదానకార్యదర్శి బాపట్ల వెంకటపతి, కాంద్ర సతీష్, యువనేస్తం సభ్యులు పి ప్రత్యుష్‌కుమార్, శ్రీలక్ష్మి, రాదాకుమారి, పద్మ, షిరీష తదితరులు పాల్గొన్నారు.

## అందరి మన్ననలను పొందిన రియాజ్



**వరికుంటపాడు, జులై7, (ప్రభాతవార్త):** వైద్య ఆరోగ్యశాఖలో ఉన్నతాదికారులనుండి క్రిందిస్తాయి సిబ్బందివరకు ప్రత్యేకమైన స్తానం సంపాదించి మన్ననలను పొందిన వ్యక్తి హెల్త్ సూపర్‌వైజర్ ఎం.డి రియాజని వైద్యాదికారిణులు అయేష, కరిష్మాలు అన్నారు. శుక్రవారం స్తానిక ప్రాదమిక ఆరోగ్యకేంద్రంలో బదిలీపై వెళ్ళిన హెల్త్ సూపర్‌వైజర్ రియాజ్‌కు సన్మాన సభ నిర్వహించారు. ఈసందర్భంగ సిబ్బంది రియాజ్ సేవలు, అందించిన తోడ్పాటుపై ఉచ్చరిస్తు ప్రశంశలతో ముంచెత్తారు. అనంతరం శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో సి.హెచ్.ఒ రాజశేఖరరాజు, సబ్‌యూనిట్ అదికారి నౌషద్‌బాబు, సిబ్బంది బోగ్యం వెంకటేశ్వర్లు, సుశీలమ్మ, అక్బర్, శ్రీనివాసులు, ఇతరసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానేత ప్రసన్నపై నారా లోకేష్ అర్ధరహిత విమర్శలు

**ఇందుకూరుపేట, జులై 7, (ప్రభాతవార్త) :** ప్రజానేత కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై టీడీపీ నేత నారా లోకేష్ అనుచిత విమర్శలు చేయడాన్ని రాష్ట్ర పశుణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఇందుకూరుపేట మండలం జగదేవిపేటలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుంచి నల్లపురెడ్డి కుటుంబం విలువలతో కూడిన రాజకీయాలు చేయడం తప్ప అవినీతి వారి నిఘంటువులోనే లేదని స్పష్టం చేశారు. దివంగత నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి శాసనసభ్యునిగా, మంత్రిగా ప్రజా క్షేత్రంలో పనిచేసి గొప్ప వ్యక్తిగా రైతుల హృదయాల్లో నిలిచిపోయారని పేర్కొన్నారు. తండ్రి బాటలో తనయుడు ప్రసన్న కుమార్‌రెడ్డి నల్లపరెడ్డి సేట ట్రస్టు ద్వారా ఎంతో మందికి ఆర్థిక ఉపాధి కల్పించినట్లు ఆయన తెలిపారు. నారా లోకేష్ అనుభవ రాహిత్యంతో ఎవరో రాసిన స్క్రిప్టు ఆధారంగా చూసి విమర్శించడం మంచి పద్ధతి కాదని అన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి చేసి ఎమ్మెల్యేగా మంత్రిగా గుర్తింపు పొందారని తెలిపారు. అనుచిత విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. వైకాపా నేత గుణపాటి సురేష్‌రెడ్డి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# ఎంఆర్‌పిఎస్ 29 వ ఆవిర్బవ దినోత్సవ వేడుకలు

**కలువాయి జులై 7 (ప్రభాతవార్త):** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 29 వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను ,అదేవిధంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందికృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక అరుంధీయవాడలో నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేసి అందరికి స్వీట్లు పంచిపెట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఎఫ్ నాయకులు కలువాయి పిహెచ్‌సి వైద్యులు శివప్రసాద్, దండు వినోద్ వ్యవహారించారు. అనంతరం వారు మాట్లాడుతు మందికృష్ణ మాదిగ ఎంఆర్‌పిఎస్ 5 మంది సభ్యులతో ప్రారంభించి నేడు లక్షలమందితో 29 సంవత్సరాల సుదీర్గ ఉద్యమంతో ఆటుపోటులు ఎదుర్కుంటు సమాజంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించారని ఈ ఘనత ఆయనకే దక్కిందని వారన్నారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లోఉండే అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షులు దండుబార్గవ్ మాదిగ, మండలనాయకులు గొంగటి అనంతయ్యమాదిగ, వెంకటరమణ, కార్తిక్, కిషోర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## లోకేష్‌ని కలిసిన చేనేత కార్మికులు



**బుచ్చి జులై 7 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్‌బాబును బుచ్చిరెడ్డిపాళెం చేనేత కార్మికులు టిడిపి నాయకులు తాళ్లనరసింహస్వామి ఆద్వర్యంలో గురువారం రాత్రి కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్బంగా ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికులకు టిడిపి అండగా ఉంటుందని అన్నారు.టిడిపి ప్రభుత్వం రాగానే సమస్యల్ని పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.

## పేదలకు సకాలంలోఇల్లు కట్టించలేదని జనసేన నిరసన



**బుచ్చి జులై 7 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని నాగమాంబాపురం ( కోట్టాలు) గ్రామంలో పేదలకు సకాలంలో ఇళ్ళు కట్టించలేదని జనసేన నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ విషయమై ఎంపిడిఒకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.ఈ సందర్బంగా జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతు ఇళ్ళు మంజూరు అయిన లబ్దిదారులకు ప్రభుత్వం తరపున కాంట్రాక్టర్‌కి నగదు ఇచ్చి ఇళ్ళు కట్టించినమని చెప్పినా ఇంతవరకు పూర్తి చేయలేదని వారు ఆందోళన వ్యక్తం చేశారు.బాధితులకు వచ్చిన నగదు మొత్తం కాంట్రాక్టర్‌కి ఇచ్చిన పలితం లేదని వారు మండిపడ్డారు.ఈవిషయం ఎన్ని సార్లు అధికారులు చల్లించలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గడగడపకు కార్యక్రమం తిరుగుతున్నా ఈ విషయం ఆయన దృష్టికి ఎందుకు రాలేదని అన్నారు. పేదబడుగు బలహీన వర్గాలు బాగుపడాలంటే జనసేన అధికారంలోకి రావాలని హాలో ఏపి,బైబై వైసిపి అనే నినాదంతో ప్రజలలో వెళ్లనున్నట్లు వారు తెలిపారు.అధికారులు కాంట్రాక్టర్ రెండు వారాలలోపు లబ్దిదారులకు ఇల్లు కట్టించి ఇవ్వకపోతే జనసేన ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో జనసేన మండల పార్టీ అద్యక్షులు మాదవ్, సురేష్,అభి,అవినాష్,సాయి,సుధీర్,అనీల్,సాయి,చారు,కాసిప్,నిమ్మలపల్లి రామచైతన్య,నాయబ్,రమణా,దుర్గా,అభిషేక్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేయాలి



**కావలి రూరల్, జులై 7 ప్రభాతవార్త** ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను మెరుగుపరుచుకోవాలంటే ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయం చేయాలని రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం పంచాయతీ లింగంగుంట గ్రామ రైతు యం.శ్రీనివాసులు ప్రకృతి వ్యవసాయంలో వేసిన వేరుశనగ పంటను శుక్రవారం డిపియం మాలకొండయ్య, ఎన్ఎఫ్ఎ ఓంకార్, పంచాయతీ సర్పంచ్ కె.సురేష్ పరిశీలించారు. ఈ సందర్బంగా మోనోక్రాప్ వల్ల కలుగు నష్టాలను తెలియజేశారు. అంతర్ పంటల వలన కలిగే లాభాలను తెలియజేశారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం 5 నుండి 10 రకాల పంటలు వేయడం ద్వారా బాక్టీరియా భూమి కింద నుండి పైకి రావడంతో భూసారం పెరిగి భూమి గులబారుతుందని చెట్లు బలంగా పెరుగుతాయన్నారు. ఈ విధంగా కూడా అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. పొలాల్లో 365 రోజుల పాటు పలు పంటలు పండే విధంగా చూసుకోవాలని రైతులకు తెలియజేశారు.సిక్కిం రాష్ట్రం లాగా మన రాష్ట్రాన్ని కూడా అభివృద్ధి చేయాలని తెలిపారు. మానవ మనుగడపై ప్రభావం చూపుతున్న విష రసాయన పదార్ధాలను పూర్తిగా తొలగించాలన్నారు. జీవ ఉత్పెరకాలు ఎన్పియం సోప్ ద్వారా రైతులకు అందుబాటులో ఇన్‌పుట్ అందించాలని తెలిపారు. భూమిని అందరి ఆరోగ్యాలను కాపాడే దిశగా అడుగులు వేయాలని కోరారు. నాసిరకమైన నూనెల వినియోగం తగ్గించాలని కూడా రైతులకు తెలిపారు. జైకిసాన్‌ని అభివృద్ధి చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది యం1,ఎల్1,ఎల్2,ఎల్3,ఐబి-ఐసిఆర్‌పి ప్రతి క్యాడర్ తన సొంత పొలంలో మోడల్స్ వేస్తూ రైతు శాస్త్రవేత్తగా తయారు కావాలన్నారు. రైతులు, మహిళా సంఘ సభ్యులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కళావతి, గౌస్‌జాన్, పురుషోత్తం, శ్రీనివాసులు, శ్రీహరి, మాధవ్, రమేష్, మెంటల్స్, మోడల్ మేకర్స్, ఎల్2,ఎల్3లు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాలు మరింత వేగవంతం కావాలి



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న నిర్మాణ పనులు మరింత వేగవంతం కావాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా అనుకున్న లక్ష్యాలు నూరుశాతం పూర్తికావాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ మంచి అవకాశాన్ని లబ్దిదారులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిర్మాణాల విషయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిర్లక్ష్యం వహిస్తే అటువంటి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## పాడి రైతులకు మరింత మెరుగైన సేవలు అందించాలి



**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త** : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ పశు సంచార అంబులెన్స్ ద్వారా పాడిరైతులకు మరింత సేవలు అందించేలా సంబంధిత గ్రామాల్లో పశు వైద్యులు, అంబులెన్స్ డాక్టర్ సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య అన్నారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల సమావేశ మందిరంలో శుక్రవారం సబ్‌డివిజన్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు, బుచ్చి, ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన పశు వైద్యులు, అంబులెన్స్ డాక్టర్లు, సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏ ఉద్దేశంతో ఈ వాహనం ప్రవేశపెట్టిందో అది నెరవేరాలంటే పాడి రైతుల ముంగిటికే అంబులెన్స్ సేలు సకాలంలో అందాలన్నారు. ఐదు మండలాలకు సంబంధించిన పాడి రైతులు, గొర్రెలు, మేకలు ఉన్న యాజమానులు 1962కు కాల్ చేసి మూగ జీవాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటికి సకాలంలో వైద్య సేవలు అందించేలా దృష్టి పెట్టాలన్నారు. ఒకవేళ పశువులకు సంబంధించిన మరింత మెరుగైన సేవలు అందించాలంటే వీపీసీకి పంపించేలా అంబులెన్స్ వైద్యులు తగు చొరవ తీసుకోవాలన్నారు. పడి రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే అవి పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ అంబులెన్స్‌ను ఏర్పాటు చేసిందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఈ వారం రోజుల్లో అంబులెన్స్ ద్వారా ఐదు మండలాల్లో ఎటువంటి సేవలు అందించారో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. ఈ సమీక్షలో పశువైద్యులు డాక్టర్ చంద్రమెహన్, డాక్టర్ సురేష్, డాక్టర్ షబానా, డాక్టర్ ప్రీతి, డాక్టర్ హరిబాబు, డాక్టర్ వాణి శంకర్, డాక్టర్ శివతేజా రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మార్కాపురం టీడీపీ పరిశీలకుడిగా దొడ్డపనేని రాజానాయుడు



**నెల్లూరు జూలై 7, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కింజెరపు అచ్చెన్నాయుడు ఆదేశాలు, సూచనలతో రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న దొడ్డపనేని రాజానాయుడుకి ప్రకాశం జిల్లా మార్కాపురం నియోజకవర్గ టీడీపీ పరిశీలకుడిగా నియమించినట్లు తెలుగుదేశం రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి శుక్రవారం వెలువడిన ఒక ప్రకటనలో తెలిసింది.

## సత్యవోలులో సంజీవిని ఆరోగ్య రథం



**కొండాపురం, జులై 7 ప్రభాతవార్త** కొండాపురం మండలంలోని సత్యవోలు గ్రామంలో కాకర్ల సురేష్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆరోగ్య సంజీవిని రథం శుక్రవారం పర్యటించింది. వైద్యులు అనారోగ్య సమస్యలతో వున్న 110 మంది గ్రామస్తులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే 98 మంది కంటిచూపు సమస్యతో వున్న వారికి కూడా ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకర్ల ఛారి టబుల్ ట్రస్ట్‌సభ్యులు తదితరులుపాల్గొన్నారు.

## పదకాలను వివరిస్తు సమస్యలువింటూ... గడప,గడపకు మనప్రభుత్వంలో రాజగోపాల్‌రెడ్డి



**జలదంకి,జులై7,ప్రభాతవార్త:** అమ్మా నేను మీ మేకపాటి రాజగోపాలరెడ్డిని ప్రభుత్వ సంక్షేమ పదకాలు దరిచేరుతున్నాయా, పెన్షన్ అందుతుందా,అమ్మవడి వస్తుందా,జగనన్న ప్రభుత్వం ద్వారా అబ్దిపొందుతున్నారా,ముఖ్యమంత్రి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్తగా నియమింపబడ్డాను,.నేను మీమేకపాటి రాజగోపాలరెడ్డిని అంటూ ముందుకుసాగారు మేకపాటి రాజగోపాలరెడ్డి.శుక్రవారం ఆయన జలదంకి మండలం జమ్మలపాళెంలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యాక్రమం నిర్వహించా రు. నియోజకవర్గ నూతన రథసారధిగా పగ్గాలు చేపట్టిన అనంతరం మండలానికి తొలిసారిగా విచ్చేసిన ఆయనకు జమ్మలపాళెం పొలిమేర్లలో మండల పార్టీ కన్వీనర్ జనార్ధనరెడ్డి,మండల ఉపాధ్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,జట్.పి.టి.సి మేదరమెట్ల శివలీలమ్మ,జలదంకి సొసైటి అద్యక్షుడు కేతిరెడ్డి రవిరెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు.పూలమాలలువేసి శాలువాలతో సన్మానించారు.అనంతరం కె.యురోడ్ సమీపంలో ఏర్పాటుచేసివున్న దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన అనంతరం నాయకులు కార్యకర్తలు వెంటరాగ రాజగోపాలరెడ్డి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ప్రధానగ్రామం,బి.సి,కాలని,ఎస్.సి,మిక్స్‌డ్‌కాలనీలలో ఉదయంనుంచి సాయంత్రం వరకు అలుపెరుగక ఆయన ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు.ప్రతిగడపలో మహిళలు ఆయనకు హారతులి స్తూ,తిల కందిద్దారు.ఆప్యాయంగ పలకరించారు.అంతేచిరునవ్వుతో ఆయన వారిని పలకరిస్తు ఏవమ్మాబాగున్నారా ముఖ్యమంత్రి మన జగన్ మోహన్‌రెడ్డి పాలనతో మహిళలకు అన్నిరంగాలలో ప్రాధాన్యత కల్పిస్తున్నారని వివ రించారు,పొదుపు మహిళలకు ఋణాలు మంజూరు వంటివాటికి అదిక ప్రాధాన్యతనిస్తు వారి ఎదుగుదలకు అహర్నిషలు కష్టపడుతున్నారని అనగానే మహిళలనుంచి అనూహ్య స్పందన కనిపించింది.అవునయ్యా ఈరోజుమేము తలెత్తుకొని బ్రతుకుతున్నాం ఆమహాను బావుడు తండ్రిని తలపిస్లూ పాలనసాగిస్తున్నారని కొనియాడారు.తిరిగి జగనన్నకే అండగావుంటామంటూ రాజగోపాలరెడ్డితో అన్నారు.సమస్యలు ఏమన్నా వు న్నాయా చెప్పండి అందుకోసమే ప్రస్తుతం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టివున్నాం అందరు ఆక్యాంపులో అదికారుల దృష్టికి తీసుకుపోయి దృవీకరణ పత్రాలు వంటివి పొందాలని సూసించారు.ఆకార్యక్రమంలో ఆయనవెంట గ్రామ సర్పంచ్ బుర్రి శ్రీవేణి మండల వై.సి.పినేతలు ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,ఎస్.వి శేషారెడ్డి,కోర్సిపాటి రామిరెడ్డి,గుర్రం జగ్గయ్యనాయుడు,రా విప్రసాద్,తిప్పారెడ్డి ఇందిరమ్మ,వట్టికాల బాలయ్య,చేరెడ్డి మస్తాన్‌రెడ్డి ,సతీష్‌నాయుడు,చామాదల లక్ష్మీనర సారెడ్డి,తిప్పారెడ్డి ఇందిరమ్మ,వేలమూరి శ్రీధ ర్‌రెడ్డి,నరసారెడ్డి,ఎనమల ప్రసాద్,పరసు మాల్యాద్రి,గొట్టిపాటి ప్రసాద్‌నాయుడు,డాకా గోపాల్‌రెడ్డి అన్నిగ్రా మాల పార్టీ నాయకులు తదితర నాయకులు తహసిల్దార్ పద్మావతి,ఎం.పి.డి.ఒ శ్రీధర్,ఐ.సి.డి.ఎస్ సి.డి. పి.ఒ పద్మజ,అన్ని శాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు గ్రామదేవత పోలేరమ్మ తల్లి,రామాలయాలలో రాజగోపాలరెడ్డి ప్రత్యేకపూజలు జరిపారు.ఆలయాల ఆర్చకులు ఆయనకు హారతులిచ్చి తీర్ధప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## బీదాను పరామర్శించి యాదవసంఘం నేతలు



**వింజమూరు,జులై7ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర ఇటీవల యువగళం పాదయాత్రలో పాల్గొని కాలికి గాయమై విశ్రాంతి తీసుకుంటున్న రవిచంద్రను వింజమూరు మండల యాదవసంఘ నేతలు శుక్రవారం నెల్లూరులోని బీద నివాసంలో కలిసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘ నేతలు చల్లా వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసులుయాదవ్, చల్లా యానాదయ్య , చల్లా శ్రీనివాసులు యాదవ్, గేడా మధుయాదవ్, ఆనంగి కృష్ణయాదవ్, చెన్నుబోయిన శ్రీనివాసులుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేలు జాతి పశుసంపదతో పాడి ఉత్పత్తి



**ఇందుకూరుపేట, జూలై 7,ప్రభాతవార్త** మేలు జాతి పశుసందప ద్వారా పాడి ఉత్పత్తి పెంచుకోవచ్చని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేట మండలంలోని జగదేకపేటలో సంస్థ ఆధ్వర్యంలో లేగదూడల అందాల పోటీలు కాఫ్ ర్యాలీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేలు జాతి లేగ దూడలను సంరక్షించుకొని పాడి పరిశ్రమను కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన దూడల అందాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి కొప్పోలు దేవదాస్, రెండో బహుమతి ఆకుతోటి గంగాధర్, మూడో బహుమతి గుంజి ప్రసాద్, నాల్గో బహుమతి ఊటి సురేష్‌తో పాటు రైతులందరికి బహుమతులు అందజేశారు. 47 దూడలకు డివార్మింగ్ మందులు తాగించారు. జగదేవిపేట పశువైద్యులు గజ్జె నాగేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ డైరక్టర్ డాక్టర్ మహేశ్వ రుడు, డివిజనల్ డీడీ డాక్టర్ సురేష్‌బాబు, డీఎల్‌డీఏ ఈఓ డాక్టర్ సోమయ్య, పశువైద్యులు డాక్టర్ ఆర్.వసంత రాయలు, ఇందుకూరుపేట ఏడీ డాక్టర్ బి.మురళీకృష్ణ, ముదివర్తిపాలెం డాక్టర్ కే.హరిబాబు, కోడూరు డాక్టర్ నరేష్, తోటపల్లి గూడూరు డాక్టర్ ఓ.శ్రీనివాసులు, స్తానిక నాయకులు సునీల్‌రెడ్డి, బేగపూడి శ్రీనివాసరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ పశువైద్య సిబ్బంది కరిముల్లా, జ్యోతి, గీతమ్మ, జగదీష్, మస్తానయ్య, గోపాలమిత్ర సలాం రైతులు పాల్గొన్నారు.

## రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి వేడుకలు

**తోటపల్లిగూడూరు, జూలై 7,ప్రభాతవార్త** జల యజ్ఞం స్ఫూర్తి ప్రదాతగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మాజీ ముఖ్య మం త్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని నెల్లూరు జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షులు తలమంచి సురేం ద్ర బాబు పేర్కొన్నారు. శుక్రవారం మహానేత 74వ జయంతి సందర్భంగా ఆయనతో గల వ్యక్తిగత పరిచయాలను గుర్తు చేసుకుంటూ ని వాళ్లులర్పించారు. ఆయన ముఖ్యమంత్రిగా చేసిన సేవలను వివరించారు. ఉచిత విద్యుత్ ప్రదాతగా ఫీజు రియింబర్స్ మెంట్ సృష్టికర్తగా ఆరోగ్యశ్రీని పకడ్బందీగా అమలు చేసి 104, 108 వాహ నాలను ఏర్పాటు చేసి బడుగు, బహీన వర్గాల ఆశాజ్యోతిగా అందరి ఆత్మబంధువుగా జన హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలకు ధీటుగా ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగడం ప్రజలు చేసుకున్న అదృష్టంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం అందిస్తున్న సంక్షేమపథకాలు బడుగు, బలహీన వర్గాలకు ప్రయోజనం చేకూరుస్తు న్నాయన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి ప్రకృతి వ్యవసాయ పంటలు మూలం



**వింజమూరు,జులై7ప్రభాతవార్త:** మనిషి సంపూర్ణ ఆరోగ్యానికి విష రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం మేలని రాష్ట్ర రైతు సాధికారిత సంస్థ కోఆర్డినేటర్ కర్నాటి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరు-1వ రైతు భరోసాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొనా న్నరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ ఫలాలు ప్రకృతి వ్యవసాయ ఖర్చు తక్కువ నిఖర ఆదాయం ఎక్కువ అన్నారు. 30రకాల నవధాన్యాల విత్తనాలతో భూమిని సాగుచేయడం వలన వానపాములు, పాజిటివ్ బ్యాక్టీరియాలు కలిసి గేమ్ చేంజర్‌గా మారి భూమి తత్వాన్ని మార్చి భూమిని సారవంతంగా మారుస్తాయన్నారు. ప్రకృతి వ్యవసాయం సాగు కష్టం కాదన్నారు. ఈ వ్యవసాయం చాల శులభమని, రసాయనాలకు బదులుగా జీవ ఎరువులు, కషాయాలు వాడితే 50శాతం ఖర్చు తగ్గుతుందన్నారు. ఒకేసారి ఐదారు పంటలను పండించి అధిక లాభాలను పొందవచ్చన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రైతులకుఅన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తున్నారన్నారు. కావున రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల మొగ్గుచూపి భూమిని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

## యానాది సోదరుల ముఖాముఖిలో వింజమూరు వాసులు

**వింజమూరు,జులై7ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శుక్రవారం యానాది సంఘ సభ్యులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి వింజమూరు నుండి యానాది సంఘ నేతలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. యానాది సంఘ రాష్ట్ర నాయకురాలు నూతలపాటి జయలక్ష్మి తన సహచర బృందంతో హాజరై ముఖాముఖి కార్యక్రమంలో రాష్ట్రంలో యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యానాదుల సమస్యల పరిష్కరిస్తానని నారా లోకేష్ హామీ ఇచ్చారని జయలక్ష్మి తెలిపారు.

## అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వం

**అల్లూరు, జులై 7 ప్రభాతవార్త** అల్లూరుపేట సత్రంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని శుక్రవారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేసి ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానికులు మురికినీటి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్,కృష్ణారెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, దైవాదీనం, నిమ్మల భాస్కర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలకు విరివిగా రుణాలు అందించాలి



కోవూరు, జూలై 7 ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు మహిళలకు సంబంధిత గ్రామాల్లోని వీవోఏలు రుణసదుపాయం అందించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆయన మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు మహిళలకు రుణాలు అందిస్తే నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వీవోఏలు వారి వారి పరిధిలో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు మంజూరైన పొదుపు మహిళలకు సకాలంలో రుణాలు అందించేలా దృష్టి పెట్టాలన్నారు.

## ప్రజలకు త్వరితగతిన సేవలందించేందుకే జగనన్న సురక్ష



**బిట్రగుంట, జులై 7 ప్రభాతవార్త** ప్రజలకు త్వరితగతిన అధికారులు అందుబాటులో వుండి సేవలందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు మండలంలోని చెన్నారాయునిపాళెంలో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో జనన, మరణ, ఆదాయ, నివాస తదితర దృవీకరణ పత్రాలు ప్రజలకు అవసరమైతే కార్యాలయాల చుట్టు తిరగాల్సి వచ్చేదని ఇప్పుడు అందుకు భిన్నంగా అధికారులే సచివాలయాలలో అందుబాటులో వుండి లబ్దిదారులు ఏఏ దృవీకరణ అవసరమో ముందుగా సమగ్ర సర్వే నిర్వహించి వాటిని ప్రత్యేక క్యాంప్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. సిఆర్‌పాలెం సచివాలయ పరిధిలో 1453 దృవీకరణ పత్రాలు కావాలని లబ్దిదారులు దరఖాస్తు చేసుకుంటే 1354 దృవీకరణ పత్రాలు అందించడం జరిగిందన్నారు. ఎన్నడూ లేని విధంగా గడపగడపకు సంక్షేమ పథకాలు లబ్దిదారులకు చేరవేయడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో వుందని దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కారణలే కారణమన్నారు. కరోనా విపత్కర పరిస్థితులలో కూడా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, పార్టీ నేతలు దగ్గర వుండి సేవలందించారన్నారు. ఈ నాలుగేళ్లలో గ్రామాల వైపు కూడా కన్నెత్తి చూడని కొత్త వ్యక్తులు ఎన్నికలు సమీపిస్తుండటంతో మభ్యపెడుతున్నారన్నారు. గ్రామ సర్పంచ్ గిరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, డిప్యూటీ తహశీల్దార్ జి.వెంకటేశ్వర్లు, పార్టీ నేతలు పవన్, గోవిందు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.
బిట్రగుంట పంచాయతీలో...బిట్రగుంట సచివాలయంలో గ్రామ సర్పంచ్ శ్రీరాంగోపాల్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. లబ్దిదారులకు అవసరమైన 800 దృవీకరణ పత్రాలను మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, ఇవోపిఆర్‌డి శ్రీదేవిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో జయమ్మ, మండల జెసిఎస్ కన్వీనర్ కర్తం సురేంద్రరెడ్డి, సచివాలయ కన్వీనర్ రావి శీనయ్య, కొండబిట్రగుంట దేవస్థాన ధర్మకర్మ మండలి సభ్యులు కొత్తూరు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సహజ వనరుల దోపిడీ...ఉత్తరకుమార ప్రగల్బాలు



**కావలి, జులై 7 ప్రభాతవార్త** కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి 9 ఏళ్ళ పాలనలో అభివృద్ధి శూన్యమని, కావలి నియోజకవర్గ ప్రజలు ఆయనను నిలదీయాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నేతలు పిలుపునిచ్చారు. ఈ ఎమ్మెల్యే పాలనలో సహజ వనరుల దోపిడీ, అరాచకం, దౌర్జన్యాలు, దళితులు, మహిళలపై దాడులు, విద్వంసాలు తప్ప ఇంకేమైనా వుందా అని వారు దుయ్యబట్టారు. ఈ 9 ఏళ్ళ పాలనలో ఈ ఎమ్మెల్యే ఉత్తరకుమార ప్రగల్బాలు తప్ప ఒరిగిందేమి లేదని ధ్వజమెత్తారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వేదిక కన్వీనర్ కరవది భాస్కర్(సిపిఐయంఎల్), ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు(కాంగ్రెస్), జ్యోతిబాబురావు(టిడిపి), పసుపులేటి పెంచలయ్య(సిపియం), కొప్పర్తి నాగరాజు(సిపిఐ), లక్ష్మిరెడ్డి(సిపిఐయంఎల్), పొబ్బా సాయివితల్(జనసేన), పసుపులేటి మహేష్, కె.నరసింహారావులు పాల్గొని కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. కావలి ప్రాంతంలో ఈ ఎమ్మెల్యే వేసిన శిలాఫలకాలు కనపడుతున్నాయని అభివృద్ధి చిరునామా మాత్రం కానరాదన్నారు. ప్రజల కష్టాలకు సంబంధించిన ఏ సమస్యా పరిష్కారం కాలేదన్నారు. మాటల్లో కావలి కనకపట్నం చేతల్లో కష్టాలపట్నం ఇది కావలి ఎమ్మెల్యే తొమ్మిదేళ్ల పాలన అని ఎద్దేవ చేశారు. కావలి ట్రంకురోడ్డు విస్తరణ ఇంకెన్నాళ్లు అని ప్రశ్నించారు. ముసునూరు ఆటోనగర్ తూము నిర్మాణం వల్ల నీళ్లు నిలిచిపోయి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నా ఈ ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు కూడా లేదన్నారు. ట్రంకురోడ్డు విస్తరణ కూడా పెద్దపవని బ్రిడ్జి లాగా వదిలేస్తారా అని ప్రశ్నించారు. తుమ్మలపెంట రోడ్డు నిర్మాణానికి మోక్షం ఎప్పుడు అని ఎద్దేవ చేశారు. కావలిలో డ్రైనేజి వ్యవస్థ వుందా ఎమ్మెల్యే చెప్పాలన్నారు. చిన్నపాటి వర్షాలకే కావలి రోడ్లు చెరువుల్లా తలపిస్తున్నాయి కనపడలేదా అంటూ విమర్శించారు. అమృత పథకాన్ని పూర్తి చేయకుండా నీళ్ల టాంకర్ల ద్వారా పోస్తున్నట్లు చూపిస్తూ దొంగ బిల్లులతో కోట్లు స్వాహా చేస్తున్నారన్నారు. ఇందిరమ్మ కాలనీ, చంద్రబాబు కాలనీ, వినాయకనగర్, వికలాంగుల కాలనీ, గిరిజన కాలనీలు, కావలి శివారు ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర జీవనం సాగిస్తున్నారన్నారు. కావలి పట్టణంలో కరెంటు కష్టాలు పట్టిపీడుస్తున్నాయన్నారు. కావలి మున్సిపాల్టీ ఆదాయ వ్యయాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అసమర్ధ పాలన వల్ల ప్రజలు కష్టాలకడలిలో వున్నారన్నారు. సహజ వనరుల దోపిడీ మీద వున్న శ్రద్దలో అభివృద్ధిని గాలికొదిలేశారన్నారు. ఈ ఎమ్మెల్యే పాలనా బాగోతంపై రూపొందించిన కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేసి ప్రజల్ని ఆలోచింపజేస్తామన్నారు. కావలికి వచ్చిన ముఖ్యమంత్రి జగన్ 150 కోట్ల వరాల జల్లులు ఏమయ్యాయని ఎమ్మెల్యేని ప్రశ్నించారు.

## పాడి రైతుల సంక్షేమానికి ప్రత్యేక దృష్టి




**కోవూరు, జూలై 7 ప్రభాతవార్త :** జిల్లాలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మొత్తం 30 మేలు జాతి మగ దూడలను పంపిణీ చేయాలనే లక్ష్యంగా నిర్ణయించగా ఇప్పటివరకు 16 ఒంగోలు జాతి మగ దూడలను పాడి రైతులకు పంపిణీ చేయడం జరిగిందని, మిగిలిన 14 దూడలను 2023-24 ఆర్థిక సంవత్సరంలో పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించినట్లు రాష్ట్ర పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ అన్నారు. కోవూరులోని కొత్తూరులో ఉన్న జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యాలయంలో రైతులకు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా దాణా, మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగణాభివృద్ధి సంఘం పశు సంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సమన్వయం చేసుకుని రైతులకు మేలుజాతి పశు ఉత్పత్తి ద్వారా అధిక పాల దిగుబడి వచ్చేలా రైతుల ఆదాయాన్ని పెంచేందుకు ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. జాతీయ కృత్రిమ గర్భధారణ పథకం ద్వారా జులై నెలాఖరు వరకు కృత్రిమ గర్భధారణ స్టిక్స్‌ను పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా రైతులు కూడా డీఎల్‌డీఏ పశు సంవర్ధక శాఖ అందిస్తున్న పథకాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం కూడా రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించి గతంలో ఎన్నడూ లేని విధంగా వినూత్న పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ సోమయ్య, డాక్టర్ వసంతరాయలు, డీఎల్‌డీఏ డైరెక్టర్లు రమణయ్య, మల్లికార్జున్‌రావు, రైతులు ఉన్నారు.

## నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు తరలివెళ్లిన టిడిపి నేతలు



**కావలి, జులై 7 ప్రభాతవార్త** నారా లోకేష్ యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గంలో ప్రవేశిస్తున్న సందర్భంగా శుక్రవారం సాయంత్రం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి నాయకత్వంలో కావలి నుంచి టిడిపి నేతలు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. దిష్టి తీయించుకొని టిడిపి నేతలు, కార్యకర్తలు నినాదాలతో తరలివెళ్లారు. కావలి నియోజకవర్గంలోని పైడేరు దగ్గరకు నారా లోకేష్‌కు స్వాగతం పలికేందుకు తరలివెళ్లారు.

## ఫైలేరియా బాధితునికి రూ.4 లక్షల ఆర్థికసాయం అందజేత



**నెల్లూరు, జులై7 ప్రభాతవార్త-విద్య** ఫైలేరియాతో బాధపడుతున్న సంతపేటకు చెందిన గాదంశెట్టి సుధాకర్‌ని ఆయన నివాసంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్యమహాసభ అధ్య క్షులు ముక్కాల ధ్వారకనాద్ కలిసి వైద్యఖర్చుల నిమిత్తం రూ.4లక్షల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ముక్కాల మాట్లాడుతు జిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం, ఆర్యవైశ్య మహిళా విభాగం, సింహపురి వాణిజ్యమండలి, లతోపాటూ రాష్ట్రంలోని అర్యవైశ్య ప్రముఖుల సహకారంతో రూ.4లక్షల నగదును సేకరించటం జరిగిందన్నారు. ఫైలేరియాతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న సుదాకర్ కి ఆర్యవైశ్య ఆపన్న హస్తం పేరిట ఆ సయాన్ని అందించటం జరిగిందన్నారు. అలాగే బాధితునికి నగదు అందించటంతోపాటూ స్థానిక బొల్లినేని హాస్పిటల్‌లో వైద్య చికిత్సకు కూడా ఏర్పాట్లు చేయటం జరిగిందన్నారు. ఇలాగే రానున్న రోజుల్లో ఆపదలో ఉన్న ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నామని, ప్రస్తుతం సుధాకర్‌కి ఆర్థికసాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అర్బన్ ఆర్యవైశ్యసంఘం నాయకులు పేర్ల సీతారాయ్య, కోటా సూర్యనారాయణ, మహిళా విభాగం అద్యక్షులు గుండ్లపల్లి పద్మప్రియ, ప్రధానకార్యదర్శి వాయుగుండ్ల సుప్రియ, సింహపురి వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీరామ్ సురేష్, నున్నా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే లక్ష్యంగా జగన్ మోహన్‌రెడ్డి పాలన



**సైదాపురం జులై 7 ప్రభాతవార్త** రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తిరుపతి జిల్లా వైసిపి అద్యక్షులువెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. సైదాపురంలోని సచివాలయం -1 పరిధిలోగడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ముందుగా మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవికుమార్ ఆద్వర్యంలో పార్టీనాయకులు కార్యకర్తలు గజమాలలతో ఆయన ఘన స్వాగతం పలికారు. అనంతం ప్రతి ఇంటికి వెళుతు జగనన్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తు లబ్దిదారులకు బుక్‌లేట్ అందించారు. ప్రజలు చెబుతున్న సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్బంగా మాట్లాడుతు రాష్ట్ర అభివృద్దే ద్యేయంగా అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమపథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. జగనన్న సురక్ష సర్వేద్వారా ప్రజల సమస్యలు త్వరగా పరిష్కారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్దులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఎంపిడిఒ మీసాల వెంకటేశ్వర్లు, మండల జెసిఎస్ కన్వీనర్ మన్నారపు రవి కుమార్, గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ, ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్, సొసైటీ అద్యక్షులు శివకు మార్, జడ్‌పిటిసి సభ్యులు చిత్తులూరు పోలయ్య, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, అభిరాజు, శంక ర్‌రాజు, రాధాకృ ష్ణారెడ్డి, శ్రీనివా సులు రాజు, నారాయణరెడ్డి, రాంగోపాల్ , సుధీర్, ఆయాశాఖ అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య,వైద్యం రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**ఉలవపాడు, జూలై7, ప్రభాతవార్త** మండలంలోని చాకిచెర్ల, పెద్దపట్టపుపాలెం పంచాయతీ సచివాలయాల పరిధిలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమ న్నారు. వాలంటీర్లు ఇంటింటికి తిరిగి వారికి ఎటువంటిసర్టిఫికెట్లు అవసరమో తెలుసుకుని వారి అసవరాలకు తగ్గట్టు సర్టిఫికెట్లు ఉచితంగా ఉందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. రైతుల భూములు కొనుగోలు చేసి అన్లైనో నమోదు కాని వారిని ముటేషన్లు కూడా ఈ కార్యక్రమంలో ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి తక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో చెంచమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ నాయబ్‌రసూల్, ఎంపీపీ వాయిలమస్తానమ్మ, చాకిచెర్ల సర్పంచ్ వీరమల్లు విజయమ్మ, పెద్దపట్టపాలెం సర్పంచ్ జయరాం, ఎంపీటీసీసన్నేబోయిన మాధవరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారధులు, అంగన్వాడీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భారీ జనం మధ్య నారా లోకేష్‌ను సత్కరించిన 'కావలి కృష్ణారెడ్డి'



**కావలి, జులై 7 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కావ్య కృష్ణారెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి భారీ జనసమూహం మధ్య దుశ్సాలువాతో సత్కరించి పూలబొకె అందజేశారు. అంత జనం మధ్యలో నవ్వుతూ నారా లోకేష్ దుశ్సాలువను కృష్ణారెడ్డికి కప్పి అభినందనలు తెలిపారు. రాజకీయ సంచనాలకు దిట్టగా పేరుగడించిన యువపారిశ్రామికవేత్త డి.వి.కృష్ణారెడ్డిని కావలి నియోజకవర్గ ప్రారంభంలో నారా లోకేష్‌తో నడిచారు. ఒక్కసారిగా కృష్ణారెడ్డి రాకతో రాజకీయ చర్చనీయాంశమైంది. లోకేష్‌బాబుతో మాట్లాడుకుంటూ ఆయన నడిచిన తీరు చర్చకు తావిచ్చింది.






## "స్పెల్ బీ" పరీక్షల్లో సత్తా చాటిన డాక్టర్ కిషోర్స్‌రేస్ పాఠశాల విద్యార్థులు




**నెల్లూరు, జులై7 ప్రభాతవార్త-విద్య** చెన్నైకి చెందిన సె ల్‌బీ సంస్థ నిర్వహించిన అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో నగరంలోని స్థానిక సరస్వతి నగర్‌లోని డాక్టర్ కిషోర్ రేస్ ఇంటర్నేషనల్ పాఠ శాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. ఈ పాఠశాలలో రెండవ తరగతి చుదువు తున్న మోహిత్ దేవాంశ్ , 4వ తరగతి చవుదు తు న్న సునీషలు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి అచీవ్‌మెంట్ ఇన్ డిస్టింక్షన్ తో ఉతీర్ణత సాధించి అచీవ్‌మెంట్ సర్టిఫికేట్ మరిచయు పదకాలను సా ధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక పాఠశాలలో పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులను డాక్టర్ కిషోర్స్ జెన్‌నెక్స్ట్ స్కూల్స్ జిఎం రామ్మూర్తి నాయు డు పుష్పగుచాలు అందించి అభినందించారు. తమ విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ కృష్ణ కిషోర్, వాసంతి కిషోర్‌లు కూడా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించటం జరిగిందని ఆయన తెలిపారు.



## కందుకూరు నియోజకవర్గంలో అవినీతి లేనిది ఎక్కడ

**కందుకూరు, జూలై7, ప్రభాతవార్త** కందుకూరు నియోజకవర్గంలో వైసీపీ పాలనలో అంతా అవినీతేనని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో అధికారపార్టీ అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోతుందని, అన్ని వ్యవస్థలలో అక్రమాలకు పాల్పడుతూ ఆ పార్టీ నేతలు విచ్చలవిడిగా దోచుకుంటున్నారని టిడిపి ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. పరివాహక ప్రాంతాల నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్లతో ఇసుకను తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాగే పోకూరు, వీరేపల్లి, రావూరు, కరేడు తదితర ప్రాంతాలు నుంచి చురువుల్లో రాత్రింబవళ్లు గ్రావెల్‌ను తరలిస్తున్నారన్నారు. కందుకూరులో భారీగా పట్టుబడ్డ రేషన్ బియ్యం వైసీపీ నాయకుల దందాకు సాక్ష్యమన్నారు. రెవెన్యూ అధికారులను అడ్డంపెట్టుకుని ప్రతి మండలంలో వైసీపీ నేతలు ఆన్లైన్ అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తన అనుచరులకు కట్టబెట్టేందుకు టెండర్లు వేసిన కాంట్రాక్టర్లను బెదిరించడం నిజం కాదా అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. నాలుగు బ్రిడ్జిలు కట్టి రెండు రోడ్లు వేసినంతమాత్రాన అభివృద్ధి జరిగినుట్టు కాదని, మంత్రిగా ఉన్నప్పుడు అభివృద్ధి గురించి ఎందుకు పట్టించుకోలేదని నాగేశ్వరరావు ప్రశ్నించారు. సొంతూరులో ఎందుకు బ్రిడ్జి కట్టించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. అవినీతికి పాల్పడేవారు అగ్రిమెంట్లు చేసుకుని చీకటి పనులను చేస్తారా అని ప్రశ్నించారు. త్వరలో అలాంటి ఆధారాలు కూడా తాము బయటపెట్టబోతున్నామని నాగేశ్వరరావు తెలిపారు. వెకిలి నవ్వులు, వెకిలి వ్యాఖ్యానాలు ఎవరివో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని, వాటికి ప్రజలు త్వరలోనే ఫుల్‌స్టాప్ తప్పక పెడతారని అందుకు సిద్ధంగా ఉండాలని నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వహకకార్యదర్శి చిలకపాటి మధు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికారి ప్రతినిధి షేక్.రఫీ, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్, గోచిపాతల మోషే, ముచ్చు శ్రీను, వడ్డెళ్ళ రవిచంద్ర పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు స్వాగతం పలికిన మాలేపాటి



**కావలి, జులై 7 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు భారీ స్థాయిలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం రాత్రి స్వాగతం పలికారు. భారీ స్థాయిలో బాణాసంచా పేల్చారు. సాంస్కృతిక కార్యక్రమాల హోరులో టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆ ప్రాంతం జనసంద్రంగా మారింది. మాలేపాటి ఆధ్వర్యంలో పాదయాత్ర సాగింది. కావలి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, జిల్లా నేతలతో నారా లోకేష్ స్వాగత పాదయాత్ర సాగింది. నారా లోకేష్

